ఈనెల 27న కలెక్టరేట్‌ల వద్ద ధర్నా : సీపీఐ, సీపీఎం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ భారాలకు నిరసనగా సెప్టెంబర్ 27న కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావులు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కృష్ణమూర్తి అధ్యక్షతన నగరంలో గల కామ్రేడ్. ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్ లో వామపక్షాలు ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వడ్డీ పేరుతో మరో రూ.1500 కోట్లు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలు మోపేందుకు విద్యుత్‌శాఖ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ఆదానే మరియు కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి పూనుకున్నదని విమర్శించారు. రైతులకు పంపుసెట్లకు 30 సంవత్సరాల పాటు విద్యుత్ ఇవ్వడానికి ఇప్పటికే ఆదానితోఒప్పందం జరిగిందని వారు ఆరోపించారు. ప్రజలపై భారాలు వేసి ఆదాని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుండి విద్యుత్ ఛార్జీల పెంపు, స్లాబులు మార్చి భారాలు మోపడం, ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఫిక్సిడ్ చార్జీలు, విద్యుత్ సుంకం పెంచడం, సర్దుబాటు ఛార్జీల పేర్లతో రెట్టింపు భారాన్ని ప్రజలపై వేసారని అన్నారు. బిల్లులు చెల్లించలేక ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, పరిశ్రమలు మూత పడుతున్నాయని, ఉపాధి దెబ్బతింటోందని తెలిపారు. ప్రతినెలా జమా ఖర్చులపై విచారణ లేకుండానే యూనిట్‌కు అదనంగా రూ.0.40 పైసలు చొప్పున సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికే విధిస్తున్న సర్దుబాటు చార్జీల భారాలను రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు చిక్కాల గోవిందరావు, సమితి సభ్యులు కొమర భాస్కరరావు, నిమ్మాడ కృష్ణమూర్తి, రైతు సంఘం కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్ చాపర పూర్ణరావు

విశాలాంధ్ర - టెక్కలి : ప్రతి మనిషికి కష్టం వస్తుంది కానీ ఇతనికి వచ్చిన కష్టం ఎవరికి రాకూడదని బాధపడిన స్థాయి నుండి కష్టాన్ని ఎలా అధిగమించాలనే స్థాయికి ఎదిగిన వ్యక్తి చాపర పూర్ణరావు శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, తేనీలాపురం పంచాయతీ శ్రీరంగం గ్రామానికి చెంది చాపర లక్ష్మణరావు, మోహిని దంపతుల చిన్న కుమారుడు చాపర పూర్ణరావు జీవితం అందరికీ ఒక ఆదర్శం ఇతను పుట్టి నుండి అవిటివాడు కాదు ఇతను 21 సంవత్సరాలు వరకు మనలాగే సాధారణంగా ఉన్న వ్యక్తి ఇతను ఇంటర్ వరకు చదివి ఉద్యోగం కోసం ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ఉద్యోగం చేసి సెలవులకు వచ్చిన సమయంలో ఆగస్టు 12 2017 వ సంవత్సరంలో చిన్న ఆక్సిడెంట్ జరగడంతో మొండెం దిగువ భాగం నుండి పక్షమాతానికి గురై కొన్నాళ్ళుపాటు మంచానికే పరిమితమై మానసికంగా కృంగిపోయాడు ఆపరేషన్ చేసినప్పటికీ ఏ విధమైన ఉపయోగం లేకపోవడంతో మరింత క్షోభకు గురయ్యాడు అతనకు డాక్టర్లు వీల్ చైర్ సజెషన్ ఇచ్చారు వీల్ చైర్ ద్వారా తన రోజువారి కార్యక్రమాలు చేసుకుంటూ కాలక్షేపం చేశాడు అతను ఒకరోజు పారా బ్యాడ్మింటన్ లో స్టేట్ ఛాంపియన్షిప్ పోస్టర్ని చూశాడు ఆ పోస్టర్ ని ఆదర్శంగా తీసుకొని వీల్ చైర్ బ్యాట్మెంటన్ ఒక అభిరుచిగా ప్రారంభించాడు. ఇక్కడ ప్రోత్సాహం అందక పోవడంతో తల్లిదండ్రులు సహాయంతో బెంగళూరులో ఇలాంటి అభిరుచి ఉన్న ప్లేయర్స్ తో కాంటాక్ట్ అయ్యి తన సొంతంగా ట్రైనింగ్ తీసుకున్నాడు. ఇప్పుడు అతను వీల్ చైర్ బ్యాట్మెంటన్ విభాగంలో ఇండియా తరపున ఇండోనేషియా పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్ 2023లో మిక్సీ డబల్స్ సిల్వర్, ఎంఎస్ డబుల్ లో కాంస్య పథకాలు పొందాడు. 5వ పారా బ్యాడ్మిన్టన్ నేషనల్ ఛాంపియన్ షిప్ 2022-23-క్వార్టర్‌ఫైనల్‌లు ఓడిపోయాయి, 4వ పారా బ్యాడ్మింటన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2021 పాల్గొనడం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఛాంపియంస షిప్ సింగిల్స్‌లో స్వర్ణం, డబుల్స్‌లో స్వర్ణం సాధించాడు. ఇతని జీవితంలో ఎంతో సాధించాలని ఉన్న స్పాన్సర్ షిప్ లేక తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగోలేక అనేక ఇబ్బందులు పడుతూ తల్లిదండ్రులు అన్నయ్య సహకారంతో ఇక్కడి వరకు వచ్చినప్పటికీ మంచి స్పాన్సర్షిప్ ఉంటే దేశం తరపున ఆడి ఇంకా ఎన్నో పథకాలు సాధించాలనే ఆశతో ఉన్న ఈయనకు క్రీడా అసోసియేషన్ సహాయ సహకారాలు అందించి మానసికంగా కృంగిపోకుండా పదిమందికి ఆదర్శంగా నిలిచే ఒక వ్యక్తికి మన వంతు సహకారంగా స్పాన్సర్స్ ముందుకు రావాలని, అతను ఇండియా తరపున మరిన్ని విజయాలు సాధించాలని ఆశిద్దాం.

సంతబొమ్మాళిలో కాఫీ విత్ క్లాప్ మిత్ర

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళిలో కల చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రం వద్ద, కాఫీ విత్ క్లాత్ మిత్ర కార్యక్రమం సోమ వారం నిర్వహించారు. సందర్భంగా టెక్కలి డివిజన్ పంచాయతీ అధికారి, ఐవి రమణ అధ్యక్షత న ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న, శ్రమ పడుతున్న వారికి, సంతబొమ్మాళి పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే చెత్త నుంచి సంపద తయారు చేసే ప్రతినిధులతో కలిసి కాఫీ తీసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల, మండల పంచాయతీ విస్తరణ అధికారి గోపాలరావు, మండల పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షుడు దుంపల శ్రీనివాసరావు, వైకాపా నాయకులు డాక్టర్ కళింగపట్నం అప్పారావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకులకు ముందస్తు నోటీసులు

విశాలాంధ్ర - పలాస : ఎఐవైఎఫ్ మరియు ఎపి ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన విజయవాడలో నిర్వహించే స్టేజీ ధర్నాకు పిలుపునివ్వడంతో కాశీబుగ్గ పోలీసులు ఎఐవైఎఫ్ నాయకులు గోరు వాసుదేవరావు, దళిత సంఘ నాయకులు ఉర్నాన అప్పలరాజు, వడ్డి యాదగిరి, సమగ్ర శిక్షణ ఉద్యోగుల కోఆర్డినేటర్ పి.బాలరాజు, పి.శేషగిరి రావు, పి.శేఖర్‌లకు ముందస్తు నోటీసులు అందజేస్తూ ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్నారు. వీరిని కాశీబుగ్గ సి.ఐ శంకరరావు పోలీసుస్టేషన్‌కు తరలించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట త్వరలో ప్రారంభం కానున్న పథకానికి సంబంధించి జిల్లాలో ఇంటిం టిని నందర్శించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహణకు సంబంధించి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలసి సోమవారం సాయంత్రం ఆయన సమీక్ష నిర్వహించారు. ఏ ఇంట్లో ఎవరెవరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారో గుర్తించే ప్రక్రియ చివరి దశలో ఉందని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద 30 రోజుల పాటు ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున ప్రతిరోజూ వైద్య శిబిరాలు జరుగుతాయని, తొలుత 594 సచివాలయాలతో పాటు 13 పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా కార్యక్రమ నిర్వహణ కోసం మ్యాపింగ్ చేసినట్లు చెప్పారు. శిబిరంలో 105 రకాల మందులు అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. శిబిరాలకు వచ్చే రోగులకు భోజన సదుపాయం కల్పిస్తామని, ప్రతీ శిబిరంలో కనీసం ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, ఇద్దరు పీహెచ్సీ వైద్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రుల నుంచి కూడా ఒక స్పెషలిస్టు వైద్యుడు హాజరయ్యేలా చూడాలని వైద్యశాఖాధికారులకు ఆదేశాలిచ్చారు. ఇంటింటికి వెళ్లి వాలంటీర్లతో టోకెన్లు అందజేయడం, వారి గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాల తేదీపై ముందుగా అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని సూచించారు. సమీక్షలో డీఎంహెచ్వో నా జెడ్పీ సీఈవో ఆర్. వెంకట్రామన్, ఐసీడీఎస్ పథక సంచాలకులు బి.శాంతి శ్రీ, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ ప్రకాశరావు, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వాసుదేవరావు తదితరులు హాజరయ్యారు.

ఒడియా ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

విశాలాంధ్ర - సోంపేట : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోంపేట, కంచిలి, మందస మండలాల్లో నిర్వహించ బడుతున్న గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో వివిధ కేటగిరిల్లో ఖాళీగా ఉన్న 38 ఒరియా ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఒరియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యన్నారాయణ పాడి, అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కల్పనాకుమారిని సోమవారం కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గతంలో జరిగిన డిఎస్సీ నియామకాల్లో ఒరియా ఉపాధ్యాయ పోస్టులను గతంలో నోటిపై చేయకపోవడం వల్ల ఖాళీల భర్తీ జరగక ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని తద్వారా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. రాబోవు డిఎస్సీలో ఒరియా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శికి పోలీసులు నోటీసులు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో మడపాం పంచాయితీ బుచ్చిపేట గ్రామానికి చెందిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావుకు సోమవారం పోలీసులు నోటీసులు అందచేశారు. ఈనెల 26వ తేదీన విజయవాడలో జరగబోయే పోలీస్ ఎస్.ఐ మెయిన్స్‌కు రెండు నెలలు గడువు, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలపై కోర్టు కేసులు పరిష్కరించాలని కోరుతూ విజయవాడ కేంద్రంగా నిర్వహించే ధర్నా కార్యక్రమానికి వెళ్ళకూడదని పోలీసులు ఈ నోటీసులను అందచేశారు. అలాగే జలుమూరులో వున్న ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఏ.రాముకు కూడా జలుమూరు పోలీసులు ధర్నాకు వెళ్ళకూడదని నోటీసులు అందచేశారు.

చంద్రబాబు నాయుడును విడుదల చేయాలి

కలెక్టర్ గ్రీవెన్స్‌లో టీడీపీ నాయకులు వినతి

విశాలాంధ్ర - అరసవల్లి : టీడీపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ, ప్రభుత్వం అక్రమ కేసుని ఉపసంహరించుకుని చంద్రబాబుని విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర టీడీపి ఎస్సి సెల్ అదేశాలు మేరకు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్ష, కార్యదర్శులు మట్ట పురుషోత్తం, గోర సురేష్, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి ఎస్వి రమణ మాదిగ, టీడీపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కల్యాణ వెంకటరరావు, సింహాచలం, కవాడి సుశీల పాల్గొన్నారు.

టీడీపీ వినూత్న నిరసన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నగరంలో గల 80అడుగుల రోడ్డులో ఉన్న జిల్లా టీడీపీ కార్యాలయం ఎదుట శ్రీకాకుళం జిల్లా నందమూరి తారకరామా మోక్షజ్ఞ సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 13వ రోజు రిలే నిరహార దీక్షా కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్‌తోపాటు నియోజకవర్గ నాయకులు నేలపై బోర్లా పడుకొని వినూత్నరీతిలో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మి దేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, వివిధ కార్యవర్గ సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు యువత, మహిళలు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

ఘనంగా ప్రారంభం అయిన ఎస్.కే. డెవలపర్స్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : స్థానిక కిమ్స్ రోడ్ లో చలసాని శ్రీకాంత్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఎస్. కే. డెవలపర్స్ కార్యాలయం ఘనంగా ప్రారంభమయ్యింది. మార్కెటింగ్ సభ్యుల మధ్య ధర్మాన రామ మనోహర్ నాయుడు ముఖ్య అతిధి గా అభిమానులు మధ్య సందడిగా ప్రారంభించారు. ఏ పర్ఫెక్ట్ బీచ్ హెూమ్. బ్లాక్ టాప్ రోడ్లు, అవెన్యూ ప్లాంటేషన్ గ్రాండ్ ఆర్చ్, వాటర్ పైప్ లైన్, స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్,, ధృడమయిన ఫుట్ పాత్, విశాలమయినపార్క్, 24 గంటల పూర్తి భద్రత, వీధి దీపములు, ప్రతీ ప్లాట్ ముందు రిజిస్టర్ అయిన ప్లాట్ హెూల్డర్ పేరు,, అన్ని హంగులతో అందజేస్తున్నట్లు తెలియజేశారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర - కాశీబుగ్గ : మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయని శ్రీవిద్యా వాహిని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు అన్నారు. సోమవారం డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న అడప విజయ ఇటీవల గుంటూరులో జరిగిన అథ్లెటిక్ పోటీల్లో అండర్-23 పోటీల్లో 1500 మీటర్ల రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం, 800 మీటర్ల పోటీలో ద్వితీయ స్థానం, ఖేలో ఇండియా ఇన్ ఉమెన్స్ కేటగిరి 1500 మీటర్లల్లో తృతీయ స్థానం పొందడంతో కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో విజయ మరెన్ని విజయవకాశాలు సొంతం చేసుకొని గ్రామానికి, కళాశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు, మన్మధరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సరుబుజ్జిలి పోలీస్ అదుర్స్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండల ఎస్సై కూటికొప్పల కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక నాయ కులు సహకారంతో హెచ్పి గ్యాస్ గోడౌన్ సమీపంలో అలికాం-బత్తిలి రోడ్డు మార్గంలో తాత్కాలికి మరమ్మతులు చేపట్టడం జరిగింది. సామాజిక సేవా దృక్పథంతో పోలీసులు వ్యవహరించిన తీరును చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సరుబుజ్జిలి మండలం మీదుగా వెళుతున్న అలికాం బత్తిలి రోడ్డు పోలీస్ స్టేషన్ నుండి సరుబుజ్జిలి నాలుగు రోడ్ల కూడలి వరకు పూర్తిగా అధ్వానమైన పరిస్థితి. ద్విచక్ర వాహనదారులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. దీనిపై పలుమార్లు స్థానిక నాయకులు ప్రశ్నించిన ఆర్అండ్‌బి అధికారుల్లో చలనం కొరవడింది.

చంద్రబాబు అరెస్టు కక్షసాధింపు చర్య

సీపీఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - పలాస : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు కక్ష సాధింపు చర్య అని సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ అన్నారు. కె.టి రోడ్డులో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా నాయకత్వంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ శిబిరాన్ని వెంకటరమణ, పలాస నియోజకవర్గ సిపిఐ కన్వీనరు చాపర వేణుగోపాల్, ఎఐవైఎఫ్ నాయకుల రవిలు సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా చాపర వెంకటరమణ మాట్లాడుతూ పోలీసులు అర్ధరాత్రి చంద్రబాబునాయుడు నివాసాన్ని ముట్టడించి అరెస్టు చేయడం దారుణమని, దేశ రాజకీయాల్లో తనదైన పాత్ర పోషించిన చంద్రబాబునాయుడును ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం పట్ల ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఒక వేళ తప్పుచేసినట్లయితే నోటీసులు ఇస్తూ అరెస్టు చేయాలని, అయితే వైసీపీ ప్రభుత్వం అటువంటి నిబంధనలు పాటించకుండా నేరుగా అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని గతంలో అరెస్టు చేసినప్పుడు రెండుమూడు సార్లు నోటీసులు అందజేసి విచారణ చేసి అరెస్టు చేశారని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పాలనలో అప్పటి రవాణా శాఖా మంత్రిగా ఉన్న బోత్స సత్యన్నారాయణ ఓక్స్ వేగన్ ఒప్పందంలో 500 కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్ము చెల్లించినా డబ్బులు తమ కంపెనీకి అందలేదని ప్రకటించినప్పుడు కూడా ఆయన ఆ కేసులో తప్పించుకున్నారని, ఎటువంటి అరెస్టులు జరగలేదని అన్నారు. ప్రజల మధ్య ఉన్న నాయకునికి ఇచ్చిన గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టును సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వారితో పాటు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అంగన్వాడీలకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.నాగమణి ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి నిరసనగా, అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అంగన్వాడీలను 42 మందిని అరెస్టు చేసి ఒకటవ పట్టణ పోలీసు స్టేషనులో పెట్టారు. అరెస్టయిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.నాగమణి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి,నాయుకులు పి.లతాదేవి, జె.కాంచన, పి.ఆదిలక్ష్మి కె.సుజాత, రాజేశ్వరి, మంజుల, బి.సింహాచలం తదితరులు ఉన్నారు ఈ ధర్నాలో సిఐటియు జిల్లా నాయుకులు అల్లు.సత్యన్నారాయణ, ఎమ్.ఆదినారాయణ మూర్తి, కె.సూరయ్య, అంగన్వాడీ యూనియన్ నాయుకులు భూలక్ష్మి, శారద, తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ సమస్యలపై కలెక్టరుకు వినతిపత్రం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలో గల ఆర్టీసి కాంప్లెక్స్ సమస్యలపై సోమవారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలజీ లతకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మురళీమోహన్ మాట్లాడుతూ సరుబుజ్జిలిలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా జలమయం అయిందని, కాంప్లెక్స్‌కు ఆనుకుని ఉన్న చెరువు నీరు సైతం కాంప్లెక్స్ లో చేరి ప్రయాణీకులకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందని అన్నారు. కాంప్లెక్స్ లో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు లేకపోవడం బాధాకరమని అన్నారు. నాలగేళ్ళుగా ప్రయాణీకులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ స్థానిక వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కొత్తూరు నుండి శ్రీకాకుళానికి వెళ్ళే ప్రధాన రహదారి కావడంతో వందల సంఖ్యలో ప్రయాణీకులు కాంప్లెక్స్ లో వేచి ఉంటారని తెలిపారు. మహిళల ఆత్మగౌరవానికి భంగం వాటిల్లకుండా మరుగుదొడ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, గౌరవ కలెక్టర్ స్పందించి తక్షణమే సమస్యలను పరిస్కరించాలని పైడి మురళీమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంగు అన్నం నాయుడు, సంఘంశెట్టి తేజేశ్వరరావు, రాయి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనయించి వైసిపి ఇబ్బందులు పెడుతున్నారని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించిన వారిపై పోరుకు అందరూ కలిసి రావాలని జిల్లా టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా షాపు యజమానులకు కరపత్రాలను అందించారు. రాజ్యాం గాన్ని తప్పుదారి పట్టిస్తున్న ప్రభుత్వ విధానాలపై అంబేద్కర్ రాజ్యాంగం మనకు అందించిన హక్కులను కాపాడుకునేందుకు బాబుతో కలిసి ఉద్యమించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాద స్థితిలో పడిందని దీనిని పరిరక్షించుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఫ్యాక్షన్ బుద్ధితో జగన్ పైశాచిక ఆనందం కోసం ప్రశ్నించే వారిని అనగ తొక్కు తున్నారని తెలిపారు. వ్యాపారులు పట్టణ ప్రజలకు కరపత్రాలు అందించి మద్దతు అందించాలని కోరారు. ఆయనతోపాటు తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

స్వరమాంత్రికుడు బాలసుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - సోంపేట : మన స్వర మాధుర్యంతో దశాబ్దాలుగా తెలుగు ప్రజలను ఓలలాడించిన డాక్టర్ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం స్వరమాంత్రికుడని వక్తలు పేర్కొన్నారు. బాలసుబ్రహ్మణం వర్ధంతి సందర్భంగా సోంపేటలో అనేక మంది కళాకారులు బాలసుబ్రహ్మణ్యం వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనేక భాషల్లో వేలాది పాటలు పాడి ప్రజలను మంత్రముగ్ధులను చేసి కోట్లాది మంది హృదయాల్లో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో కళాకారులు హేమసుందర్, ముప్పన ఈశ్వరరావు, బి.జానకిరావు, రమణమూర్తి, భారతిబాబు, జానకమ్మ, రాంప్రసాద్ పాడి, కామేశ్వరరావు, జయరాం పాణిగ్రాహి పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కవిటి : మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం మండల కేంద్రమైన కవిటి మూడు రోడ్ల కూడలి లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మీటర్ రీడర్లు ఆనంద్ కుమార్, సంతోష్ కుమార్ తో పాటు పలువురు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 3800 మీటర్ రీడర్లు గత 15 సంవత్సరాలు నుండి 25 సంవత్సరాలకు పైగా విధులు చేవడుతున్నారని తెలిపారు.నేటి ముఖ్యమంత్రి ఎన్నికల ముందు చేపట్టిన పాదయాత్ర,అసెంబ్లీలో,క్యాబినేట్ సమావేశంలో మీటర్ రీడర్లకు న్యాయం చేస్తానని ఉద్యోగభద్రత కల్పిస్తానని,రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.కానీ దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగు సంవత్సరాలు గడుస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ కు న్యాయం చెయ్యకపోగా మీటర్ రీడర్స్ పై కక్ష సాధింపు చర్యలు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మీటర్ రీడర్లకు ఉద్యోగభద్రత కల్పించి,నెలవారి వేతనాలు అమలు చేయాలని అన్నారు.మీటర్ రీడర్లకు యాజమాన్యమే నేరుగా వేతనం చెల్లించాలని అన్నారు. కుదించిన పని దినాలను ఉపసంహరించుకోవాలని కోరారు.కావున తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తారని ఈ సందర్భంగా కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై జిల్లా స్థాయి సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా లో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి డి.పి.ఎం రేవతి అధ్యక్షతన సోమవారం సిబ్బంది అందరికీ ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీజనల్ టెక్నికల్ లీడ్ ప్రకాష్ పాల్గొని సిబ్బందికి గ్రామాలలో క్షేత్రస్థాయిలో రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానాలు ఏ విధంగా చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది రైతులతో తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేసి ప్రతి రైతు కూడా అదనపు ఆదాయాన్ని వచ్చేలా పలు పంటల విధానాల గురించి తెలియజేస్తూ ఆదర్శంగా సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డీ.పీ.యం దనుంజయ్ మరియు సిబ్బంది శ్రీనివాస్, గోవింద్ రెడ్డి, శివాజీ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా

చేనేత కార్మికులు నిరసన

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, సంతబొమ్మాళి పంచాయతీ కి చెందిన చేనేత కార్మిక సంఘం నాయకులు, చేనేత కార్మికులు సోమవారం నిరసన కార్యక్రమం ప్రదర్శించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న నిరసనలు ధర్నాలకు సంఘీభావం తెలియజేశారు. సంతబొమ్మాళి పంచాయతీ మాజీ సర్పంచ్ కూచటి కాంతారావు ఆధ్వర్యంలో, చేనేత కార్మికులు చంద్రబాబు తోనే నేను, చంద్రబాబు అరెస్టు విరుద్ధం అనే ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి గ్రామానికి చెందిన చేనేత కార్మికులు, చేనేత కార్మిక సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. వీరి నిరసనకి తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి అప్పన్న, బోయిన రమేష్ తో పాటు పలువురు నాయకులు సంఘీభావం తెలియజేశారు.

విశ్వ మానవ సేవా మూర్తి మదర్ థెరిస్సా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు పిట్ట చంద్రవతి రావు, విగ్రహ బహుకరణ గుత్తు చిన్నారావు తల్లి గుత్తు సరస్వతమ్మ ఈ కార్యక్రమం చేపట్టారు. మదర్ థెరిస్సా మాసి డోనియా కు చెందిన రోమన్ క్లాథిక్ సన్యాసి, భారత దేశంలో సేవ చేయాలని ఎంచుకుందని, పేదవారి మధ్య నివసిస్తున్నప్పుడు వారికీ సేవ చేయమని దేవుని నుండి పిలుపు వచ్చిందని, భారత దేశం పౌరసత్వం పొందిన తరువాత మిస్సనరీ అఫ్ ఛారిటిని కలకత్తా లో 1950లో ప్రవేశ పెట్టారన్నారు. ప్రపంచంను మార్చేందుకు ముందుడగు వేసిన గొప్ప సంఘ సేవకురాలు పేద ప్రజలు కుష్టు, అంటు వ్యాధుల తో బాధపడుతున్నవారికీ సహాయపడ్డారు. పేదల పాలిట పెన్నిధి, అభాగ్యుల పాలిట ఆశాజ్యోతి, దీన జనులకు దయామయి ఆమె అని కొనియాడారు. పేరొందిన మానవతా మూర్తికు నోబెల్ శాంతి బహుమతి ఇచ్చి సత్కరించారన్నారు. తన సేవలు తన జీవితం తెరచిన పుస్తకం లాంటిదని ఎందరో మహానుభావులు చెప్పారు. ఆ మహాతల్లి కు బీదలు, బడుగు బలహీన వర్గాలు పట్ల ఎంతో దయ ఉండేదన్నారు. నేటి పాలకులకు బీసీ అభివృద్ధి పట్ల చిత్త శుద్ధి లేదని, వెంటనే కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోట ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. వెంటనే బీసీ మహిళలకు సబ్ కోట అమలు చెయాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన-జనగానణ జరపాలి, ప్రభుత్వ వ్యవస్థలను, సంస్థలను పరిరక్షించాలని, బీసీ లకు జనాభా తమాషా ప్రకారం చట్ట సభలలో, స్థానిక సమస్థలలో విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కల్పించాలని, సుప్రీం కోర్టు, హై కోర్ట్ జడ్జిల నియామకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కల్పించాలని, తదితర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం క్రాంతి ఫౌండేషన్ ఓల్డేజ్ హెూం ద్వారకా నగర్ నిర్వాకురాలు రఘుపతి శ్రావణి, కలగ జగదీశ్వర రావు, కలగ గోపాలం, పసగాధ రామక్రిష్ణ, అడపాక రాంబాబు, పండిత గణపతి మొదలగు బీసీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి జాతీయ బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు కలిసి పలు బీసీ సమస్యల పై వినతులు సమర్పించారు.

దేహధారుడ్య పరీక్షలు పూర్తి : విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఆగస్టు 25 నుండి జరుగుతున్న స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్సై అభ్యర్థులకు నిర్వహించిన దేహధారుడ్య పరీక్షలు సోమవారంతో విజయ వంతంగా పూర్తయ్యాయి. విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ, పర్యవేక్షణలో ఎస్.ఎల్.పి.ఆర్.బి, వారి ఆధ్వర్యంలో స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్సై (సివిల్) పురుషులు, మహిళలు, ఎస్.సీ.టీ ఎస్సై (ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్) పురుషులకు పోలీసు నియామక ప్రక్రియ లో భాగంగా విశాఖపట్నం జోన్‌కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక వ్రాత పరీక్షలో అర్హత సాధించిన వారికి ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 25 వరకు నిర్వహించిన దేహదారుడ్య (ఫిజికల్ మెజర్మెంట్అండ్ ఫిజికల్ ఎఫిషియన్సీ) పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఫిజికల్ మెజర్మెంట్ అండ్ ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలో పాల్గొని ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అక్టోబర్ 14, 15 తేదీల్లో జరిగే చివరి ప్రధాన వ్రాత పరీక్షలకు హాజరవుతారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ ఎస్.హరికృష్ణ, ఐపీఎస్ ఈ దేహదారుడ్య పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం పంచుకున్న పోలీసు అధికారులను మరియు మినిస్టీరియల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మరియు నోడల్ ఆఫీసర్ దిలీప్ కిరణ్, అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీలు, డిస్పీలు,సిఐలు, ఎస్సైలు , ఆర్ఎస్ఐలు, శ్రీకాకుళం ఏవో గోపీనాథ్, రేంజ్ పోలీస్ కార్యాలయ మేనేజర్ సూర్యారావు మరియు ఇతర మినిస్టీరియల్ సిబ్బంది హాజరయ్యారు.

యుగంధర్‌కు నోటీస్

విశాలాంధ్ర - టెక్కలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్‌ను టెక్కలి మండలం ధర్మనీలాపురం గ్రామంలో పోలీసులు విజయవాడలో 26వ తేదీన జరుగు ధర్నాకు వెళ్లకుండా నోటీసు ఇవ్వడం అప్రజాస్వామికమన్నారు. పోలీస్ అభ్యర్థులకి అన్యాయం జరుగుతుంటే చూస్తూ సహించ లేమని నిరుద్యోగుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వం అంధకారంలోకి నెట్టి వేస్తుందన్నారు. ఎస్సై మెయిన్స్ కు రెండు నెలల గడువు ఇవ్వాలని, ఎత్తు కొలతలలో తేడాలు సవరించి మళ్లీ కొలవాలని, ఎస్సై కానిస్టేబుల్ వరీక్ష పై ఉన్న కోర్టు నోటీసులు పరిష్కరించాలని ఇవేవీ పట్టించు కోకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరెస్టులు పై దృష్టి సాధించడం అన్యాయమని ఇలాంటి నిరంకుశ పాలన మును పెన్నడూ చూడలేదని అన్నారు.

స్పందన ఫిర్యాదులపై శాశ్వత పరిష్కారం చూపాలి

జిల్లా ఎస్పీ. జిఆర్ రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : స్పందన ఫిర్యాదులపై శాశ్వత పరిష్కారం చూపాలని, పునరావృతం అవ్వకూడదని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తోపాటు అదనపు ఎస్పీ టి.పి. విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకొని ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లా యస్.పి కార్యాలయంలో 56 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ జిల్లాలోని ఫిర్యాదుదారులు 'స్పందన' ఫిర్యాదులను మీ పరిదిలోని పోలీసు స్టేషన్ నందు కూడా ఫిర్యాదు చేయవచ్చుని, ఫిర్యాదుదారుల సమస్యలను నిర్ణీత సమయంలో విచారించి పరిష్కరిస్తామన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యలు అందరికీ అందాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సుస్థిర అభివృద్ధి లక్ష్యలు అందరికీ అందాలని పారా సంస్థ జిల్లా సమన్వయ కర్త సంపత్ కుమారి అన్నారు. సోమవారం నెహ్రూ యువక కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి హక్కులను రక్షించడం తో పాటు అభివృద్ధి ని ఆలోచించి ప్రపంచ దేశాలు అభివృద్ధి లో ఎదగాలని కొన్ని లక్ష్యాలను ప్రవేశపెట్టిందని ఆమె వివరించారు. పారా సంస్థ జిల్లాలో ఐదు మండలాల్లో 41 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుస్థిర అభివృద్ధి పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆకలి చావులు, పేదరికం, నాణ్యమైన విద్య, అందరికీ ఆరోగ్యం, మంచి త్రాగునీరు, మంచి వాతావరణం మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు.

దండుమెరక భూములకు పట్టాలు మంజూరు చేయాలి

- తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన రైతులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి పంచాయతీ పరిధి దండుమెరకలోగల 7 ఎకరాల పోరంబోకు భూమిలో సుమారు 25 మంది రైతులు సుమారు 40ఏళ్లుగా సాగుచేస్తున్నామని వీటిపై మాకు పూర్తి హక్కును కల్పించి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వర మ్మకు సోమవారం సిఐటియు నాయకుడు హనుమంతు ఈశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం అందజేశారు. గత 40 ఏళ్ళుగా మా తాతతండ్రులు నుంచి ఈ స్థలంను చదును చేసి సాగు చేస్తున్నామని. అప్పట్లో ఈ భూము పై మాకు ఢి పట్టాలను ఇచ్చారని, దీనిపై రుణాలు కూడా అప్పట్లో తీసుకున్నామన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 10ఏళ్లుగా ప్రభుత్వ భూమిని సాగుచేస్తున్న రైతులకు ఆ భూమిపై పూర్తి హక్కులు కల్పిస్తామని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారి చేశారని ఆ ఆదేశాలు మేరకు ఈ భూములపై పూర్తి హక్కులు కల్పించి పట్టాలు మంజూరు చేసి పాస్‌పుస్తకాలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. గత 10 సంవత్సరాలుగా మా కులానికి చెందిన వారు సర్పంచ్‌గా ఉన్నప్పటికీ మాకు ఎలాంటి న్యాయం చేయలేదని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు ఉర్జాన నర్సింహులు, జోగి గన్నయ్య, కాళ్ళ నర్సింహులు, దండుమెరక భూమి రైతులు కుప్పిలి మురళి, దేవాది మల్లేషు, కూన యర్రయ్య, రమేష్, మూత్యాలమ్మ, కుప్పిలి రాజరావు, ముదిరి నాగభూషన్, కూన నర్సింహమూర్తి, కుప్పిలి మల్లేసు, శివాజీ, దేవాది ఉమా, కూన గవరమ్మ, కుప్పిలి చిన్నమ్మి , అప్పలనరసమ్మ, మద్దు రామారావు, గొల్ల మల్లేసు తదితరులు ఉన్నారు.

పేదలకు సొంతిల్లు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్



విశాలాంధ్ర - కవిటి : పేదలకు సొంత ఇల్లు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎంపీపీ ప్రతినిధి, మండల వైసీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రం కవిటిలో గృహ నిర్మాణ అధికారులతో గృహ నిర్మాణాలపై సమీక్షించారు. అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతి ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో 15 లేవుట్ లో 50 ఇల్లా నిర్మాణం పూర్తికావచ్చాయని, 423 ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయని, సొంత స్థలాలో 649 ఇల్లు పూర్తికా వచ్చిందని, వివిధ దశలో 290 ఇల్ల నిర్మాణా దశలో ఉన్నాయని తెలిపారు. వివిధ దశలో ఉన్న ఇల్లు త్వరితగతిగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, దూగానపుట్టుగ సర్పంచ్ దూగాన భద్రాచలం, డిజీ పుట్టుగ, ఎంపీటీసీ సభ్యులు పూర్ణచంద్రుడు, పిఏసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మనమట్టి మన భూమి ర్యాలీ

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులచే మన మట్టి మనభూమి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశ నాయకులు స్వతంత్ర సమర యోధుల చిత్రపటాలను బ్యానర్లను పట్టుకొని పురవీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పాఠశాలల విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వర మాట్లాడుతూ రాజాధిక అమృత మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ, దేశభక్తి పాటలు, స్కిల్స్, రంగోలి తదితర పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

టెక్కలిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

విశాలాంధ్ర - జలుమూరు : మండలం టెక్కలిపాడు గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమము నిర్వహించారు. ఏఎన్ఎం బృందంగా ఇంటింటా సందర్శన చేసి 7 రకాల పరీక్షలు నిర్వహిస్తూ సర్వే వివరాలను సేకరించారు. అవసరమైన కుటుంబ సభ్యులకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు సంబంధించిన కేసు షీట్లను అందించారు. ఆరోగ్య పర్యవేక్షకులు చినరాజులు, సిహెచ్‌వో స్వాతి ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీముఖలింగేశ్వరుని తిరువీధి : మండలం శ్రీముఖలింగంలో కొలువైన శ్రీముఖలింగేశ్వర స్వామిని ఆదివారం రాత్రి తిరువీధి నిర్వహించారు. శ్రావణమాసం ఆదివారం మతత్రయ ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో వెలసిన మధుకేశ్వరుని తిరువీధి ఉత్సవం ఘనంగా నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఏకవార అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను అలంకరించి పల్లకిలో ఊరేగించారు.

ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు దైవంతో సమానమని, మనిషి సాటి మనిషికి సేవ చేయుట ద్వారా దైవాన్ని సేవించినట్లు అవుతుందని తెలిపారు. సేవా ధర్మం, సేవా మార్గం యొక్క గొప్పతనాన్ని వివరించారు. మానవసేవయే మాధవసేవ అన్న వివేకానందుని మాటల్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్, డా.జి.రవికుమార్, డా.పి.అన్నాజీరావు, కళాశాల అధ్యాపక సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.16 వేలు పలికిన వినాయకుని లడ్డు



విశాలాంధ్ర - కోటబొమ్మాళి : వరసిద్ధివినాయక నవరాత్రులల్లో భాగంగా మండలం దండ గ్రామంలో సోమవారం జరిగిన వినాయక ప్రసాధం లడ్డు వేలం పాటలో ఇదే గ్రామానికి చెందిన బాడాన జగ్గారావు రూ. 16001కు దక్కించు కున్నారు. ఈ లడ్డును వినాయక యూత్ కమిటి సభ్యులు, స్థానిక సర్పంచ్ గొండు చాందిని మురళిల చేతులు మీదుగా జగ్గారావుకు అందజేశారు. ఈ ప్రసాధాన్ని ఆయన భక్తులకు పంచి పెట్టారు. అనంతరం వినాయక కమిటి సభ్యులు వినాయకుడి నిమజ్జనం ఆటపాటలతో సందడిగా నిర్వహించారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భగత్ సింగ్ 116వ జయంతి సంధర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నరసన్నపేట నియోజకవర్గంలో వున్న ప్రైవేట్ స్కూల్స్‌లో సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా నరసన్నపేట పట్టణంలో శార్వాణీ విద్యాలయంలో విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రఖ్యాత ఉద్యమకారుడుగా భగత్‌సింగ్ చరిత్రకెక్కాడని అన్నారు. నాడు ఢిల్లీ వీధుల్లో ప్రజలను చైతన్యపరిచేందుకు ఎర్ర కాగితాలు చల్లి, విప్లవం వర్ధిల్లాలనే నినాదాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ పేరుగాంచారని, భగత్‌సింగ్ సెప్టెంబర్ 28వ తేదీ బంగా గ్రామంలో కిశాన్‌సింగ్, విద్యావతి దంపతులకు జన్మించారని అన్నారు. భారత్‌లో బ్రిటీష్‌వారిని వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించారని, భారత్, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమానహక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ, జైలులో 64రోజులు నిరాహారదీక్ష చేపట్టడం ద్వారా ఉద్యమానికి మద్దతు కూడగట్టుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఏ.రాము, నియోజకవర్గ అధ్యక్షులు, ఎన్.సాంబశివరాజు, శర్వాణీ విద్యాలయంకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐస్ స్కేటింగ్ పోటీల్లో కాశీబుగ్గ క్రీడాకారులు ప్రతిభ



విశాలాంధ్ర - పలాస : గుంటూరు విఆర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఐస్ స్కేటింగ్ పోటీల్లో పలాసకు చెందిన రోలార్ స్కేటింగ్ క్లబ్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. 5 సంవత్సరాల లోపు ఉన్న బాలికల విభాగంలో 500 మీటర్ల రేస్‌లో జె.తోషినిరాయ్ ప్రథమ స్థానం, 7 సంవత్సరాలోపు ఉన్న బాలుర విభాగంలో ఎ.అమాన్‌కు తృతీయ స్థానం, 500 మీటర్ల రేస్‌లో బి.రుత్వీక్ తృతీయ స్థానం పొందారని శిక్షకుడు జె.గోపాలక్రిష్ణ తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఢిల్లీ గురుగామ్‌లో జరిగే జాతీయ స్థాయి ఐస్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారని, రాష్ట్ర ఐస్ స్కేటింగ్ సంఘం అధ్యక్షులు మురళీ, కార్యదర్శి షేక్ ఖజామ్‌లు తెలిపారు.

అంగన్వాడీల ధర్నా

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విఫల మైయ్యారని సి.ఐ.టి.యు కార్యదర్శి ఎస్. లక్ష్మినారాయణ అన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతు సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు తహశిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు హైమావతి, సుబ్బలక్ష్మి తదితరులు సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శితో కలిసి మాట్లాడుతు నాలుగేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేసిందని, శాంతియుతంగా విజయవాడలో సభకు వెళ్తుంటే క్రిమినల్స్‌లా అరెస్టులు చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. మహిళలని చూడకుండా రాత్రి పది గంటల వరకూ పోలీస్ స్టేషన్ వద్ద ఉంచడం హేయమైన చర్య అని అన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ బధ్రత, కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేసారు. అనంతరం పాత బస్టాండ్ కూడలి వద్ద మానహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - పలాస : కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వెయ్యి కొబ్బరి కాయలకు రూ.15,000/- లు కనీస ధర ఇవ్వాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు, జీడీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద కొబ్బరి రైతులు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎఓ పి.ప్రభకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాఫెడ్, ఆయిల్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి కొబ్బరి కాయలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొబ్బరి రైతులకు ధరల స్థిరీకరణ పథకం వర్తింపచేయాలన్నారు.జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఎర్రనల్లి, తెల్లదోమ వంటి తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యాన శాఖ ద్వారా కొబ్బరి రైతులకు సబ్సిడీ పథకాలు అందించాలని, కేంద్ర ప్రభుత్వం విదేశీ కొబ్బరి ఉత్పత్తుల దిగుమతులను నిషేధించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేస్తున్న వారిలో కొబ్బరి రైతు సంఘం జిల్లా నాయకులు ఎం జోగారావు, ఎం.కామేశ్వరరావు, పి.తాతారావు, వి.సాంబమూర్తి, వజ్రపుకొత్తూరు రైతు సంఘం మండల అధ్యక్షుడు కె.బాలాజీరావు, కె హేమసూధన్, ఎస్ దిలీప్, బత్తిన అప్పలస్వామి, వి.భాస్కరరావు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా?

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు ఉద్యగ, ఉపాధి అవకాశం కల్పించడం నేరమా అని టెక్కలి నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రశ్నించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం అవరణలో కోటబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టెక్కలి నియోజకవర్గ చేనేత టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించి చంద్రబాబుకు సంఘీవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించడంతో వేలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు పొంది, దేశవిదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఎప్పుడు రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే చంద్రబాబునాయుడు పై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి ఆధారాలు లేని కేసుల్లో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడానికి ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రజా ఆగ్రహాన్ని జగన్ వచ్చే ఎన్నికల్లో చెవి చూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అక్రమ అరెస్టులు, కేసులకు టిడిపి శ్రేణులు చెదరరని, అంతిమంగా గెలిచేది న్యాయమే అన్నారు. అంతకుముందు టీడీపీ శ్రేణులు మహాత్మగాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల పార్టీఅధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి మండల మహిళ అధ్యక్షురాలు మెండ దామయంతి, టీడీపీ నాయకులు నంబాళ్ళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న, హనుమంతు అప్పలరాజు, మోడి రామచంద్రరావు, చేనేత కార్మికులు కూచెట్టి కాంతారావు, పప్పు క్రిష్టారావు, మెండి రాము, కొన్న రామచంద్రరావు, దూబ సూరిబాబు, పేరిశెట్టి ధశరథ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ

విశాలాంధ్ర - పలాస : అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పని వత్తిడి తగ్గించాలని, కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విజయవాడ ధర్నాకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను నిర్బందించడాన్ని నిరసిస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ బస్టాండ్ నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐసిడిఎస్ పిఓ డి.శార్వాణికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎన్ గణపతి మాట్లాడుతూ అంగన్వాడీలు కోరుతున్నవి గొంతెమ్మ కోర్కెలు కావని పనికి తగ్గ కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్ళు దాకా పనిచేసి, రిటైర్మెంట్ తరువాత వట్టి చేతులతో ఇంటికి పంపించ కుండా సుప్రీంకోర్ట్ తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫేస్ యాప్ ను పెట్టి పని వత్తిడి పెంచారని దీని వల్ల ఐసీడీఎస్ లక్ష్యం దెబ్బ తినడం జరుగుతుందన్నారు. నిత్యం సెల్ ఫోన్ యాప్ ద్వారా ప్రీ స్కూల్, గర్భిణీ, బాలింతల ఇతర సేవలు నిలిచిపోతాయన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చి, వర్కర్ వేతనం ఇవ్వాలని, ఆయాలను నియమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణా కంటే అదనంగా జీతం ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.సునీత, ఎల్ దమయంతి, బి.చామంతి, బి తులసి, జె.శైలజ, ఎస్ కె భీభి, ఎస్ సుమతి, పి.పద్మావతి, కే విజయ, ఆర్ అప్పలనరసమ్మ, కల్యాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండేళ్ళలో ప్రజలు మెచ్చే మండల పరిషత్ అభివృద్ధి

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో గత రెండేళ్ళలో సి.ఎం, వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి, ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణ దాస్, యువనేత, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్యల సహకారంతో ప్రజలు ఆశించే విధంగా మండల పరిషత్ అభివృద్ధి జరిగిందని శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టర్, సదాశివుని కృష్ణ అన్నారు. మండల పరిషత్ పాలక వర్గానికి రెండేళ్ళు పూర్తయిన సంధర్భంగా సోమవారం సత్యవరం గ్రామంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్‌కు దుస్సా లువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఎంపిపి కార్యాలయానికి చేరు వలో వున్న జర్న లిస్ట్ కాలనీ రోడ్, మురికి కాలువలను మరమ్మత్తు చేసి, అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో శిష్టకరణ సంఘం ప్రతినిధులు, ఎం.వి.జె.మోహనరావు, ఆర్.వైకుంఠరావు, ఉరిటి జగన్నాధరావుతో పాటు గొట్టిపల్లి సర్పంచ్, అవ్వ రవీంద్రరెడ్డి, నాయకులు, కోరెడ్డి షణ్ముఖరెడ్డి తదితరులు

కొనుగోలుపై టార్గెట్ ఇవ్వడం సరికాదు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : "చేయుత మహిళా మార్ట్"లో సరుకులు కొనుగోలుపై టార్గెట్ ఇచే 'పద్దతి రద్దు చేయాలని, వివో ఏలపై మానసిక ఒత్తిడి లేకుండా చూడాలని వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా పరిషత్‌లో జిల్లా పిడికు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, విఓఏల ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి, జీ అసిరి నాయుడు మాట్లాడుతూ వివోఎలు అందరూ మహిళా మార్ట్‌లో సరుకులు కొనుగోలు విషయమై చాలా మానసిక వత్తిడికి, అందోలనకు గురితున్నారని, అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని పరిశీలించి వెంటనే మహిళా మార్టు లో సరుకులు కొనుగోలు బలవంతంగా టార్గెట్ ఇచ్చే పద్ధతి రద్దు చేసి వీఓఏలను మానసిక ఆందోళనకు గురికాకుండా చూడాలని కోరారు. వినత పత్రం ఇచ్చిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు డి.జోగారావు, జి.భవానీ, ఎస్.లక్ష్మి, కె.మన్మధరావు, జి.యర్రయ్య, జె.రోహిణి, సిహెచ్. ధనలక్ష్మి, పి.రమ పాల్గొన్నారు.

3 అసెంబ్లీ స్థానాలకు జనసేన కసరత్తు..?

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర స్థాయిలో టీడీపీ, జనసేనతో పాటు కమ్యూనిస్టు పార్టీలు పొత్తులో భాగంగా త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలాస, ఎచ్చెర్ల, శ్రీకాకుళం అసెంబ్లీ స్థానాల్లో జనసేన పోటీ చేసేందుకు సిద్ధమవుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ స్థానాల్లో పోటీ చేసేందుకు టీడీపీ అధిష్టాన వర్గానికి జనసేన సూచన ప్రాయంగా తెలియజేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సామాజిక సమీకరణల్లో భాగంగా శ్రీకాకుళం అసెంబ్లీ స్థానం వైశ్యులకు, ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానం కాపులకు, పలాస అసెంబ్లీ స్థానం కాళింగ లేక అగ్నికుల క్షత్రియుల వర్గాలకు చెందిన అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చేందుకు జనసేన సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. పలాస నియోజకవర్గంలో ఓట్లు పరంగా అధిక శాతం ఉన్న అగ్నికుల క్షత్రియ, కాళింగ సామాజిక వర్గాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు జనసేన సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. టీడీపీ అధినేత ఎన్.చంద్రబాబునాయుడు జైలుకి వెళ్లడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై పూర్తి స్థాయిలో ఆధారపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో ఒక్కొక్క పార్లమెంటు పరిధిలో 3 అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని జనసేన పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో 3 అసెంబ్లీ స్థానాలు జనసేనకు పొత్తులో భాగంగా టీడీపీ కేటాయించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. జనసేనకు శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో 3 అసెంబ్లీ స్థానాలు కేటాయించారన్న సమాచారం జనసేన శ్రేణులకు చేరినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే రాజకీయ వాతావరణం వేడెక్కే అవకాశాలు ఉన్నాయి. టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే వైసీపీ అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

కళాకారులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - సోంపేట : మండలంలోని పలాసపురం గ్రామంలో వరసిద్ధి వినాయక నవరాత్రి మహెూత్సవంలో భాగంగా 8వ రోజు బారువ కళాకారులచే నిర్వహించిన భరతనాట్యం, డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు కనువిందుగా జరిగాయి. ఈ కార్యక్రమం అనంతరం జెడ్పీటీసీ తడక యశోద ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నియంతృత్వ పాలనకు చరమగీతం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్రంలో ఓటర్లను అబద్ధాలతో ఆకర్షించి అందలం ఎక్కిన నియంతృత్వ పోకడలు కలిగిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజా క్షేత్రంలో తెలుగుదేశం పార్టీతో ఎదురుదెబ్బ తప్పదని గ్రహించారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పై అక్రమ కేసులు, అరెస్టును నిరశిస్తూ చేపట్టిన దీక్ష సోమవారం 11వ రోజుకు చేరుకుంది. 4,5వార్డుల కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరా, మోహన్, గిన్ని కేశవ, ఎన్.కోటి, కాళ్ళ జయదేవ్, ఆశి లీలారాణి, కోరాడ లక్ష్మి, మల్లా వైకుంఠరావు తదితరులు దీక్షలో పాల్గొని నిరసన తెలిపారు. తమ నాయకుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమించారని, రాజకీయ దురుద్దేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకుల పట్ల అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని, తప్పుడు కేసులతో బెదిరిస్తే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు గమనించి తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఈ దీక్షకు 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్, 3వ వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్య, పి. రాజు, సాడి సహదేవ్, దక్కత కామేష్, కొరాయి ధర్మ, సారధి తదితరులు మద్దత్తుగా నిలిచారు.

సహ చట్టంపై సమాచారం అందించారు...!

విశాలాంధ్ర - ఆమదాలవలస : సమాచార హక్కు చట్టం ద్వారా వివరాల అందించాలని కోరినప్పటికీ ఉపాధి హామీ కార్యాలయాలు స్పందించడం లేదని తెలి సింది. గ్రామాల్లో వర్మీ కంపోస్ట్ యూనిట్లు ఎన్ని స్థాపించారు ఎవరెవరి పేరును స్థాపించారు వాటికి విడుదల చేసిన మొత్తాలు ఎంత అని కొంత మంది ద్వామా పిడి కి కార్యాల యానికి దరఖాస్తు చేసుకు న్నప్పటికీ సమాచారాన్ని ఇచ్చేందుకు స్థానిక అధికారులు కొర్రీలు వేయడం చూస్తుంటే ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు పక్కదారి పట్టాయి అన్న అనుమానాలు కనిపి స్తున్నాయి. వివిధ దశల్లో గునపాలు, టార్పాలిన్లు, ఇతర పనిముట్లు ఉపాధి పనివారలకు పలు తాపాలుగా అందించారు. ప్రస్తుతం కూడా వాటి పేరున కొంత మొత్తాలను స్థానిక ఏపీవోలు, ఈసీ, టి ఏలు లబ్ధిదారుని ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలుపుతున్నారు. గతంలో ఇచ్చిన పనిముట్లు ఏమైనట్లు తెలియజేయాలని

సమాచార హక్కు చట్టం ద్వారా కోరినప్పటికీ లబ్ధిదారుల జిరాక్స్‌తో కలిపి ఇవ్వాలంటే కొంత మొత్తాన్ని చెల్లించ వలసి ఉంటుందని అధికారులు చెప్పడం సహ చట్టం 2005కి విరుద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే మరుగుదొడ్లకు సోక్ పిట్ అందించారు. వాటిలలో కూడా కాకి లెక్కలు కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. ఉపాధి హామీ అధికారులు ప్రజల కోరిన సమాచారాన్ని ఇచ్చేందుకు ఎందుకు వెనుకంచి వేస్తున్నారో అన్న అంశంపై విమర్శలు ఉన్నాయి. ఆము దాలవలస ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఈ సి స్థాయి అధికారి కనుసన్నులలో కార్యాలయం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈయన గతంలో కోటబొమ్మల్లో పని చేసినప్పుడు (తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో) పలు అక్రమాలు జరిగినట్లు పత్రికల్లో కథనాలు రావడం వాటిపై ఉన్నతాధికారులు స్పందించి ఆముదాల వలసకు బదిలీ చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఆయన చేతివాటం ఆముదాలవలస లో కూడా ప్రదర్శించడంతో గత ఏడాది ఏడు లక్షల 15వేల రూపాయలు దారి మళ్లినట్లు, వాటిని రికవరీ చేయవలసి వున్నప్పటికీ ఈయన చేతివాటంతో నిధులు పక్కదారి పట్టాయని తెలుస్తోంది. ఉన్న తాధికారులు కూడా ఈయనపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడు తున్నట్టు తెలి సింది. ఇదిలా ఉండగా సోమవారం ఈ కార్య క్రమంలో దూసి గ్రామానికి చెందిన తిర్లంగి నారాయణ రావు స హ చట్టంపై సమాచా రాన్ని కోరారు. గతంలో సమా చారాన్ని కోరి నప్పటికీ అధికారులు ఇచ్చేందు కు నిరాక రించారని సోమవారం ఇచ్చిన దరఖాస్తులో పేర్కొని రెండవసారి సమాచారాన్ని కోరారు. దీనిపై అధికారులు ఎలా వ్యవహరిస్తారు వేచి చూడాలి.